


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06
సంచిక : 3

**నేపథ్యం:**
**సర్వస్య శరణాగతి**

భాద్రపద పౌర్ణమి
సెప్టెంబర్ 10, 2022


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ శ్రీ సాయి మాస్టర్ సమ్మేళనం జరిపించి ఎవరు ? అనే ప్రశ్నతో సద్గురు గుర్తు మేల్కొల్పి, అవగాహనతో శరణాగతి మార్గంలో నేలకోనటానికి జాగ్రతలు (మాష్టారి రచనలు చదివే విధం) తెలిపి, సద్గురు కర్తృత్వాన్ని గుర్తించటం అనేక సన్నివేశాలతో తెలుపుతున్నారు: http://saimastersevatrust.org/Speeches/Sammelanam-08/SirSpeech09part2.mp3 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శరీరమింద్రియ ప్రాణం అర్ధ స్వజన బాంధవాన్

ఆత్మా దారాదికం సర్వం సద్గురుభ్యో నివేదయేత్

భావము: శరీరమును, ఇంద్రియములను, ప్రాణములను, ధనమును, భార్యా పుత్రాది స్వజనమును, సద్గురువునకు నివేదించవలెను.




సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 16 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 26 |
| 4 | సార్ లెటర్లు | 28 |
| 5 | నిత్య సత్యులు శ్రీ సార్ | 35 |


## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

శ్రీ రమణ చరమోపదేశం

**"నా శయ్యురేవ్. ఇల్లే, నీ సరెండర్**

**పట్టినట్టు సుమ్మా ఇరుక్క వేండియదు దావే'**

**తాత్పర్యము:** నేను చేస్తాను. చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా "శరణాగతి". ఇది అది అని తలచకుండా మౌనంగా ఉండటమే".

చెప్పింది చెప్పినట్లు చేస్తే సేవ. లేకపోతే వేషాలు - శ్రీ రమణ మహర్షి


శరణాగతిలో నెలకొన్నట్లు గుర్తు ఏమిటి?

1. సద్గురుపై అపారవిశ్వాసం కలిగి ఉండడం.
2. సంశయము-దైన్యము లేని జీవనము.
3. ధర్మాచరణ - నియమపాలనలో నెలకొని ఉండడం.
4. అన్ని జీవులలో శ్రీ వెంకయ్య ఉన్నారు అన్న నిరంతర ఎరుకతో సేవ
5. నిరంతర గురు స్మరణ, మరుపే - మరణం గా జీవించడం


శ్రీ సార్ భరద్వాజ మాస్టారుల జీవితాల లోని వివిధ సన్నివేశాలలో వారిలో ఈ పై విషయాలు ఎలా ప్రతిబింబించాయో చూస్తే శరణాగతిలో నెలకొన్న వారు ఎలా జీవిస్తారో మనకు తెలియబడుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ సార్ శరణాగతిని ప్రస్ఫుటింపజేసే కొన్ని సన్నివేశాలు:

1. **సద్గురువు పై అపారవిశ్వాసం (సద్గురువు సర్వసమర్థుడు, సర్వ ప్రేరణాధికారి అని, వారి ఆదేశంతోనే సర్వము జరగబడుతుంది అన్న విశ్వాసం కలిగి ఉండటం) :**

శ్రీ భరద్వాజ మాస్టారు “భగవంతుడు మన నుండి కోరేది కాలము, మనస్సు” అని చెప్పినప్పుడు సుబ్బరామయ్య సార్ దానిని పాటించిన విధానము అద్వితీయము. ప్రతి రోజు సార్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు భగవంతునికి సమయం ఇచ్చేవారు. ఉదయం 6 గంటలకు పూజ గదిలో దేవుని పటల దగ్గరకి వచ్చేసి సాయిబాబా నేను వచ్చేసాను అని చెప్పేవారు. అంటే మాస్టారు చెప్పింది ప్రశ్నించకుండా చేయటమే.

శ్రీ సార్ ప్రతి ఒక్కరినీ గొలగమూడి రమ్మని ప్రోత్సహించేవారు. గొలగమూడి - ఆంధ్రశిరిడీ అని, స్వామి బోలాశంకరుడు, దీనజనోద్ధరణకై అక్కడ నెలకొనియున్నారు అని, వారి నాశ్రయించిన వారందరినీ రక్షించుటకు కంకణం గట్టుకుని అన్నారు అన్న విశ్వాసం కలిగించేవారు. శ్రీ సార్ సాంగత్యంతో సులభంగా స్వామిపై అట్టి విశ్వాసం కలగటం శ్రీ సార్ కు స్వామి పై గల విశ్వాసాన్ని, సాన్నిహిత్యాన్ని తెలుపుతాయి. శ్రీ సార్

స్వామిసన్నిధి సదా అనుభవించడమే కాక, మనందరికీ స్వామి చిన్న పుస్తకాల ద్వారా, సత్సంగము, అనుభవాలను పంచుకోవటం, మనకు అనుభవాలు కలిగేలా నడిపించటం ద్వారా, మరెన్నో రీతుల స్వామిపై విశ్వాసాన్ని ఎన్నో రెట్లు బలపరచేవారు.

శ్రీ భరద్వాజ మాస్టర్, శ్రీ సాయినాధుని సర్వసామర్ధ్యాన్ని అనుభవించడమే కాక ఎందరికో అనుభవింపజేసినట్లు, స్వామి పై విశ్వాసం లేని వారికి సైతం విశ్వాసం కలిగించడం, నిరంతరం విశ్వాసం వృద్ధి చెందే అనుభవాలు ఇవ్వడం సార్ సన్నిధిలో తరచూ జరిగేవి.

ఉదాహరణకు

1. ధర్మ విషయమై  వివాదం వచ్చినప్పుడు మనిద్దరి చేతులు స్వామి అఖండ దీపం నూనెలో పెడదాం. నాది తప్పైతే నా చేయి కాలుతుంది, లేకుంటే నీ చేయి కాలుతుంది అని ధైర్యంగా వివాదంకు వచ్చిన వారితో చెప్పగలగడం స్వామి పై వారికి గల విశ్వాసానికి గీటురాయి.

2. ఒకరోజు ఒక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వచ్చి వారి హయ్యర్ అఫీషియల్ వచ్చారు.  స్వామి వారికి పూజ చేయాలి, రండి అంటే శ్రీ సార్ స్వామి పై గల అపారవిశ్వాసము తో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వచ్చినా  నిర్ణీత సమయానికే  పూజ చేయబడుతుంది అని ధైర్యంగా సెలవిచ్చారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

2. **ధైన్యము - సంశయము లేని జీవనము (భగవంతుడే ఆధారంగా ఓంటి దులపు ఇల్లు వేసుకు ఉండటం) :**

శ్రీ సార్ తో రెండు దశాబ్దాల పైగా ఎంతో సన్నిహితంగా ఉన్న ఎందరో కూడా ఎన్నో లౌకిక సమస్యలు, ఆధ్యాత్మిక చిక్కులు సార్ చెంతకు తేబడినా శ్రీ సార్ ముఖంలో, జీవనంలో సంశయము - ధైన్యాన్ని చూసింది లేదు. సద్గురువు అనే ఒంటి దూలపు ఇల్లు ఆధారంగా జీవనం సాగించే శ్రీ సార్ కు సంశయము-ధైన్యత ఎలా సాధ్యం? అన్నట్లు ఉండేది వారి జీవనం. సార్ వహించిన గురునిష్టలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అనారోగ్యము ఇతరుల నిందలు, అనాదరణ మొదలగు ఎన్ని భౌతిక మార్పులు జరుగుతున్నా శ్రీ సార్ లో ధైన్యము-సంశయము కానరావు. ఎంతటి లౌకిక చిక్కు సమస్య కానీ, ఆధ్యాత్మిక శంక - సమస్య తీసుకువచ్చినా శ్రీ సార్ వద్ద పరిష్కారము ఉండేది. నిజానికి శ్రీ సార్ వేరు, శ్రీ స్వామి వారు వేరు అన్న భావం కూడా ఎందరికో శ్రీ సార్ సన్నిధిలో ఉండేది కాదు. స్వామి మాటలు, స్వామి భావము కూడా సార్ వద్ద ప్రస్ఫుటిస్తూ ఉండేవి.

ఉదాహరణకు

1. సాయి శివ శ్రీ సార్ ఆదేశం మేరకు తానే వండుకు తినేవాడు. కానీ వారు చేరిన కాలేజీలలో హాస్టల్లో వండరాదు అనే నియమం ఉంది. ఇప్పుడు ఎలా చేయాలి సార్ ? అంటే శివతో వెళ్లి మీ హాస్టల్ హెడ్ గారితో నీ నియమం సంగతి చెప్పి "మీరు వండుకోవడం కుదరదు అంటే, నేను హాస్టల్ లో ఉండలేను. బయటకు వెళ్లి వండుకొని, రోజు వచ్చి రీసెర్చ్ వర్క్ చేసుకోవాలి. కానీ అప్పుడు నేను హాస్టల్లో ఉన్నంతగా టైం స్పెండ్ చేయలేను" అని హాస్టల్ లో వండుకు తినడానికి వారిని రిక్వెస్ట్ చేయమనగా, సాయిశివ అలా చేయగా ఆ హాస్టల్ హెడ్ "నీవు నాతో ఏమీ చెప్పలేదు. నీవు వెళ్లి నీకు అవసరమైనది చేసుకో" అని చెప్పారు. ఇది శ్రీ సార్ దయతో పరిష్కరించిన సమస్య. నియమపాలన జరగడానికి శ్రీ సార్ సహాయం ఎన్నో స్థాయిలో ఉండేది.

2. ఒక సన్నివేశంలో శ్రీ సార్ చేసింది మరొకరికి ధర్మబద్ధంగా అనిపించక, వారు శ్రీ దర్గా స్వామివారికి పిర్యాదు చేశారు. శ్రీ దర్గా స్వామి శ్రీ సార్ ను ఎందుకలా చేశారు అని ప్రశ్నించమన్నారు? శ్రీ సార్ స్వామి నడిపిస్తున్నారు అన్న ఎరుకను, వారు చేసిన దానిని సంశయించక "బుద్ధి లేక చేశాను" అని మాత్రం అడిగిన వారికి సమాధానం ఇచ్చారు. తరువాత మిగిలిన భక్తులతో

సార్ "ఆ వచ్చి అడిగిన వారు శ్రీ దర్గాస్వామి తో తమ వైపు స్టోరీ చెప్పారు తప్ప వాళ్ళు చేసింది చెప్పలేదు. అలా చెపితే శ్రీ దర్గాస్వామి ఎందుకు తమ శక్తితో వాళ్ళేం చేశారో చూస్తారు, అందుకనే ఇలా అడగమని చెప్పారు" అని వివరించారు.


3. శ్రీ సార్ చేయి విరిగినప్పుడు కానీ, కాలు విరిగినప్పుడు కానీ, అనారోగ్యం కలిగినప్పుడు కానీ, స్వామి చెప్పిన నియమపాలన చేయడం ఎలాగా ? అనే సంశయానికి, నియమపాలన ఇక నే చేయలేను అని దైన్యపు ఆలోచనకు తావీయలేదు (సద్గురువు భౌతికంగా లేకున్నా) ! కనీసం శ్రీ సార్ ముఖంలోనైనా ఎట్టి సంశయము, ఆందోళన కానరాదు.

4. శేషయ్య అనారోగ్యం "ఇక నయం కాదు" అని తెలిసినా, స్వామి ఆశీస్సులను విశ్వసించి ఆ విషయమై మరలా చింతించి ఎరుగరు.


5. పూజ నుంచి తొలగించిన సన్నివేశంలో కూడా శ్రీ సార్ వల్ల తప్పు జరిగిందా? అనే సంశయానికి గాని, స్వామి ఇలా చేశారేమిటి? అని ప్రశ్నకు, సందేహానికి తావీయలేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

### 3. **ధర్మాచరణ - నియమపాలనలో నెలకొనిఉండడం:**

శ్రీ సార్ శరణాగతిలో నెలకొని ఉన్నారనుటకు మరో గుర్తు ధర్మాచరణ సహజ సిద్ధము కావటం, నియమపాల నుండి ఎంతటి విపత్కర పరిస్థితులలోనూ సడలకపోవడం. శ్రీ సార్ ఆయసం తగ్గించి స్వామివారి సన్నిధి అనుభవింపజేసి, స్వామివారి వారిపై విశ్వాసం కలిగించడం “స్వామి కృప” అయితే, శ్రీ సార్ కు స్వామి-సాయి ఆదేశించిన నియమపాలన “నీ అన్నం నీవు వండుకు తినయ్యా ! ఉప్పు, పులుపు, కారం లేకుండా తినలేవా ?”, “గొలగమూడి కోనేరు దాటితే గాడిదతో సమానం” అన్న శ్రీ స్వామివారి ఆదేశాలను పాటించడం వారు సమర్పించిన దక్షిణగా తలచవచ్చు. శ్రీ సార్ ఒక లెటర్ లో “స్వామి ఇచ్చిన ఆదేశాలను పాటించడమే ధ్యేయంగా స్టిక్ ఆన్ అయి ఉన్నాను, మిగిలినదంతా స్వామి చేశారు” అని వ్రాస్తారు. అట్లే ధర్మాచరణ విషయంలో వెంట్రుకవాసి సడలినా శ్రీ సార్ సహించే వారు కాదు. సద్ధర్మాన్ని ఆచరిస్తూ, సద్ధర్మా చరణను ఎంతగానో ప్రోత్సహించడమే కాక చేయూతనిచ్చి చేయించేవారు.

ఉదాహరణకు

1. శివ శంకరయ్య లెక్చరర్ గా పని చేసేవారు. ఒకసారి ఇన్విజిలేషన్ డ్యూటీలో వారి పై అధికారి అతనిని కాపీ కొట్టించడానికి సహాయం చేయమని అడగగా శివ శంకరయ్య నిర్భయంగా నిరాకరిస్తారు. ఈ విషయం తెలిసి శ్రీ సార్ ఎంతో సంతోషించారు. ధర్మాన్ని ప్రోత్సహించడం ఎల్లెడలా శ్రీ సార్ వద్ద చూడవచ్చు.

2. గురుస్తుతి పుస్తకంలో శ్రీ సార్ బాల్యంలో జరిగిన ఎన్నో సన్నివేశాలలో వారి శక్తికి, వయసుకు మించి ధర్మాన్ని ఎలా పాటించారో, ప్రోత్సహించారో చూడవచ్చు.

3. సాయి, ప్రసాదు వారి ఇంద్రియ చాపల్యాల గూర్చి శ్రీ సార్ కు విన్నవించుకున్నప్పుడు, ఇంద్రియ చాఫల్యాలకు గురి అయినప్పుడు అది అధర్మము, "ధర్మం-ధర్మం-ధర్మం ధర్మమే శ్రీ స్వామి వారిని మెప్పిస్తుంది. ధర్మము తప్పితే మెయిన్ లైన్ తో ఎలక్ట్రిక్ కాంటాక్ట్ పోయినట్లే. శ్రీ స్వామి వారి కృప కోల్పోతాము" అని తెలిపి గురుస్మరణ జరిగేటట్లు చేసి ధర్మాన్ని పాటింపజేసేవారు.

4. 20 సంవత్సరాల పైగా శ్రీ సార్ ఉదయం తెల్లవారుజామున రెండు గంటలకు వెళ్లి శ్రీ స్వామికి పూజ చేసేవారు. ఆ రకంగా ఉదయం లేచి

హృదయపూర్వకంగా ఒళ్ళు జలదరించేలా శ్రీ స్వామి పూజ చేయడానికి ఎంతటి ఆహార, విహార నియమాలు నిర్దుష్టంగా పాటించేవారో చెప్పలేము. చూసి తీర వలసిందే !

4. **అన్ని జీవులలో వెంకయ్య ఉన్నారన్న నిరంతరం ఎరుకతో సేవ చేయటం:**

అన్ని జీవులలో వెంకయ్య స్వామి సేవకై నిరంతర, నిర్విరామ కృషి చేసేవారు. శ్రీ సార్ ను స్వామి గొలగమూడి రప్పించుకున్నది స్వామి సేవ చేయించుకొనుటకే అన్నట్లు ఉండేది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నారన్న ఎరుకతో స్వామి సేవ చేయటం శ్రీ సార్ కు సహజ సిద్ధము అయింది అనే అనుభవము ప్రస్ఫుటింప చేసే ఉదాహరణలు.

1. శ్రీ సార్ వద్దకు వివిధ సమస్యలతో, ఆర్థిక-ఆరోగ్య ఇబ్బందులతో, మరెన్నో అవసరాలు, కోరికలతో నిరంతరం వచ్చే వారితో శ్రీ సార్ మసులుకునే విధానము, వారికి శ్రీ సార్ కలిగించే ఆసరా, మార్గదర్శకత్వం. వారిచే స్వామి సేవ చేయించి స్వామి కృప అనుభవం పొందే రీతి నడిపించటం.
2. “నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీ హరి” అన్న ఆచరణ. స్వామి సన్నిధిలో తలదాచుకోవటానికి, ఒకటి-రెండు రోజులైనా ఉండటానికి ఏమి లేని రోజులలోనే భక్తుల వసతికై, ఉచితంగా ఉండే అవకాశంతో

సాయి మాస్టర్ నిలయం - 1 , 2 నిర్మాణములు, గొలగమూడిలో వృద్ధాశ్రమము, బ్రహ్మంగారి మఠం పునరుద్ధరణతో పాటు అచ్చట కొన్ని కుటుంబాల జీవనానికి ఇళ్ల నిర్మాణము మొదలుగునవి సార్ స్వయంగా చేస్తూ - ప్రత్యక్ష పర్యవేక్షణతో చేయించడం.

3. ఒళ్లంతా పుండ్లు పడి స్వామిని ఆశ్రయించి సాయి మాస్టర్ నిలయంకు వచ్చిన సాయి లక్ష్మికి కాని, ఎంతో అనారోగ్యంతో సాయి మాస్టర్ నిలయంకు చేరిన మరెందరి అవసరార్ధము అచ్చట నిర్మాణంలో వారికి సహకారమైన మార్పు చేయటం, స్వయంగా మన వారికీ సైతం మనం చేయలేని సేవ చేయటం.
4. శ్రీ సార్ ఇంటిలో ఒక రూమ్, తరువాత సగం పోర్షన్ స్వామి సన్నిధిలో ఉండి వండుకునే వారికి అనువుగా ఇవ్వడం.
5. నిరంతర స్వామి స్మరణతో సాగించిన పుస్తక రచన, ప్రతి సంవత్సరం ఒక స్వామి లీలల పుస్తకం విడుదల, మహాత్ముల చిన్న చిన్న పుస్తకాలు విడుదల అయ్యేలా తీసుకునే శ్రమ

మొదలగు శ్రీ సార్ ప్రతి జీవన సంఘటన, తనకు - తన వారికి అంటూ పోషణకు మించి సమకూర్చుకొనుటకు సమయాన్ని, ధనాన్ని, ఆలోచనను

వెచ్చించిన శ్రీ సార్ నిర్విరామ కృషి అన్ని జీవులలో ఉన్న వెంకయ్య స్వామి సేవ చేసుకోవడంలో శ్రీ సార్ కు గల తత్పరతను తెలుపుతుంది.

5. **నిరంతర గురు స్మరణ  మరుపే - మరణం గా జీవించడం (రాగ ద్వేషాల స్పర్శకు తావు లేని అంతరంగము):** శ్రీ సార్ జరిగే ప్రతి సన్నివేశంలో స్వామి కర్తృత్వాన్ని గుర్తిస్తూ, గుర్తింపజేస్తూ, "మరుపే మరణం" - "మత్త: స్మృతి జ్ఞాన మపోహనంచ" మొదలగు వాక్యార్థాలు జీవన వేదాలుగా జీవించారు. ప్రతి సన్నివేశం స్వామి కల్పించినదిగా, స్వామి నడిపించినదిగా గుర్తించి, గుర్తింపచేయడం శ్రీ సార్ కే చెల్లింది. "గురుస్తుతి" పుస్తకంలో జరిగిన అనుభవాలు అన్నీ దీనికి ఉదాహరణలే ! శ్రీ సార్ కు గల నిరంతర స్మరణను ప్రతిబింబించేవే కొన్ని సందర్భాలు

1. శ్రీ సార్ నియమపాలనలో ఈ చిన్న సడలింపు జరిగినా మరు క్షణమే స్వామి సందేశం అందటం. ఉదా : "చిన్న తప్పైనా తప్పే !".
2. ప్రతి చిన్న సన్నివేశంలో సార్ కూ శ్రీ స్వామి వారి మాట / సందేశం హృదయంలో వినపడుతు ఉండటం. ఉదా: "నిరంతరం నా ప్రసాదం తింటూ, ప్రసాదం-ప్రసాదం అని కొట్టుకలాడతావే !"

3. స్వామి దీక్ష చేద్దామనుకున్న ప్రతిసారి దీక్ష ముందురోజే స్వామి సందేశం ఇవ్వటం. ఉదా: voluntary retirement కు స్వామి స్వప్న సందేశాలు.
4. శ్రీ సార్ ఈ చిక్కుల్లో పడకుండా స్వామి ముందు జాగ్రత్తగా చేయవలసినవి చేయించటం. ఉదా: మందిరంలో నుండి అరటిపండ్లు అరవు తీసుకు రావద్దని చీట్లలో చెప్పటం, కలిచేడు మందిర ప్రెసిడెంట్ కూ చీట్లు ఏమి రాసారో ఆ ప్రసిడెంట్ కు చూపేట్లు చేసి సార్ రెండు ఒకటే వ్రాసారు అనే అపనింద నుండి రక్షించటం.
5. గొలగమూడి సమ్మేళనం వంటి కార్యనిర్వహణలో ఎట్టి కర్తృత్వాన్ని వహించక పోవటం, ఎందరో విమర్శించినా, కొందరు పొగిడినా భరద్వాజ మాస్టారు చేయించారు అనే భావం సడలక ఎరుకలో ఉండటం, విమర్శించిన వారిపై రాగ-ద్వేషాలు వహించక పోవటం, వారిని తిరిగి అప్పుడు కానీ మరెప్పుడు కానీ విమర్శించక పోవటం.

# భక్తుల అనుభవాలు

శ్రీ గురుభ్యోన్నమః


శ్రీమతి జయలక్ష్మి గారు పొదలకూరు గ్రామం నెల్లూరు జిల్లా శ్రీమతి జయలక్ష్మి గారు చిన్నతనం గురించి అవధూతలీల గ్రంథంలో శ్రీ పెసల సుబ్బరామయ్య మాస్టర్ గారు తెలియపరిచారు. వీరి తండ్రి పేరు కారిరామస్వామి. వీరి స్వగ్రామం ఇనుకుర్తి, పొదలకూరు మండలం. వీరు ఎద్దుల బండి కొనడానికి ఒక ఊరు వెళ్లి వచ్చి అక్కడ బండి చూసి శ్రీ స్వామివారికి విన్నవించుకున్నారు. అప్పుడు శ్రీ అప్పుడు శ్రీ స్వామి వారు అన్నారు "అయ్యా ఆ బండి ఇంటికి వస్తే పిల్లకాయలకు బాగుండదు అయ్యా" అన్నారు. మరో బండి కోసం ఇంకో ఊరు వెళ్లొస్తే "అయ్యా ఆ బండి ఇరుసులు కోడిపుంజులు పోట్లాడుకుంటున్నాయి" ఆ బండి ఇంటికి వస్తే మంచిది కాదయ్యా అన్నారు. మరో బండి కోసం ఇంకొక ఊరికి వెళ్లారు శ్రీ స్వామికి విన్నవించుకోగా "అయ్యా ఆ బండి ఇంటికి వస్తే ఆడవాళ్లకు జబ్బు చేస్తుంది అయ్యా" అని చెప్పారు. దాన్ని కూడా వదులుకొని రామస్వామి గారు ఎక్కడ బండి తెస్తే బాగుంటుంది అని శ్రీ

స్వామివారిని కనుక్కుందామని ఉదయాన్నే శ్రీ స్వామివారి దగ్గరకు వెళ్లారు. వీరు అడక్కు ముందే “అయ్యా తలుపూరులో ఒక బండి ఉంది. అది 400 రూపాయలకు ఇస్తారు. వెళ్లి తెచ్చుకో” అన్నారు. అప్పుడు స్వామి ఏ రోజైతే బాగుంటుంది? అని అడిగారు. “అయ్యా సోమవారం చాలా బాగుంది. తెల్లవారకముందే బండి కట్టుకొని మీ ఊరికి వచ్చేసి మీ ఊరు రామాలయం ముందు మూడు నిద్ర చేయించి నాలుగవ రోజు బండి కట్టుకొని పిల్లలందరినీ బండ్లు కూర్చోబెట్టుకొని పప్పులు బురుగులు అందరికీ పంచుకుంటూ ఇంటికి తీసుకెళ్లాలి” అని చెప్పారు. వారు అలాగే చేశారు. ఆ బండి 25 సంవత్సరములు ఏ ఆటంకం లేక పనిచేసింది. ఆ బండి వచ్చిన తర్వాత ఆస్తిపాస్తులు కూడా పెరిగాయి. ఈ రామస్వామి గారి కూతురి శ్రీమతి జయ లక్ష్మమ్మ. **వీరు శ్రీ అల్లు భాస్కర రెడ్డి గారు నిర్వహించే విశిష్ట సత్సంగంలో ఇలా చెప్పారు.**

చిన్నతనంలో ఈమె అస్వస్థత చెందేది. ఒంటిపై ధ్యాస ఉండేది కాదు. ఎన్నెన్నో భూత వైద్యాలు వైద్యాలు చేయించినా ప్రయోజనం లేకపోయింది. ఆమె ఒంటిమీదికి జొన్నవాడ కామాక్షమ్మ వస్తుందని, అప్పుడు జరగబోయేవన్నీ చెబుతుందని. ఎంతోమంది ప్రశ్నలు అడగడానికి









వచ్చేవాళ్ళు. పెళ్లి కావలసిన అమ్మాయి కదా ఇలా అవుతుంది అని బాధపడ్డారు. ప్రతిరోజు ఎంతో మంది వచ్చేవారు. అప్పుడు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారిని ఆశ్రయించారు. అప్పుడు శ్రీ స్వామివారు అయ్యా ఈమెకు జొన్నవాడ కామాక్షమ్మొస్తుంది బాగుంటుందని చెప్పారు. పెళ్లి కావలసిన అమ్మాయి కదా శుక్రవారం మాత్రమే ఒంట్లోకి వచ్చే విధంగా చీటీ రాయించండి స్వామి అన్నారు. అలాగే రాసిచ్చారు. అప్పుడు కూడా బాగా రద్దీ కావడంతో కామాక్షమ్మ గారు అసలే వంటి మీదకు రానీయకుండా చేయమన్నారు. శ్రీ స్వామివారు అలాగే చీటీ రాయించారు. అప్పుడు అయ్యా ఈమె కొంతకాలం నా దగ్గరే ఉండాలి అన్నారు. శ్రీ స్వామి వారు అప్పుడు కారిరామస్వామి గారు ఆ అమ్మాయిని తులసమ్మ చేతికి అప్పగించారు. చాలాకాలంగా శ్రీ స్వామివారి వెంటనే ఉంది.

ఒకసారి వెంకయ్య స్వామి వారు రామస్వామి వారి ఇంటికి వచ్చారు. కారి రామస్వామి భార్య శ్రీమతి సిద్ధమ్మ గారు స్వామి మాకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి ఏదైనా మార్గం చెప్పు స్వామి అన్నారు. అమ్మ నువ్వు పోయిన జన్మలో నిన్ను ఈ ఊరుకి ఇచ్చారు. మీ అక్క చెల్లెలు ఇప్పటికీ రావూరులో ఉన్నారు. నువ్వు చనిపోయిన తర్వాత ఇక్కడే నిన్ను

పూడ్చారు. ఇక్కడ నీ ఎముకలు ఉన్నాయి. త్రవ్వి తీసి పారేస్తే మీ కష్టాలు తొలగిపోతాయి. అన్నారు వెంకయ్య స్వామి వారు. వారు ఉన్న ఇంట్లో శ్రీ స్వామివారు చెప్పినట్టుగా త్రవ్వి చూడగా అక్కడ ఎముకలు అన్నీ ఉన్నాయి. అది చూసి వారు చాలా ఆశ్చర్యపడిపోయారు. శ్రీ స్వామి వారు సామాన్యులు కాదని గొప్ప మహనీయులను గుర్తించారు.

శ్రీ స్వామివారు వీరింటికి తరచూ వచ్చి వెళ్తుండేవారు. శ్రీమతి సిద్ధమ్మ గారు ఎన్నో సార్లు శ్రీ స్వామివారిని భోజనానికి రమ్మని పిలిచారు. శ్రీ స్వామి వారు ఇప్పుడు కాదులేమ్మా ఇంకెప్పుడైనా వస్తాను అనేవారు. ఒకరోజు శ్రీ వెంకయ్య స్వామి వారు తులసి అమ్మకు చెప్పి రెండు కేజీల అన్నం వండించి పెరుగన్నం చేసి దాన్ని తీసుకెళ్లి శ్రీమతి సిద్ధమ గారికి ఇచ్చి వాళ్ళ అన్నం శ్రీ స్వామివారు ఇప్పించుకుని తిన్నారు. అప్పటినుండి ఎప్పుడైనా సిద్ధమ్మ గారి ఇంటికి వెళ్లి తినేవారు.

వీరు వరి పైరు వేసి బాగా ఎన్నుపోయిన పరిస్థితులలో ఆ ఊరి చెరువులోని నీళ్లు అయిపోయాయి. నీరు లేకుంటే వరి పైరు పండదు అంతా తాలబోతుంది. కాబట్టి ఫైర్ అంతా నాశనం అయిపోతుంది అని భావించి పశువులకు మేతగానైనా పనికొస్తుందని కోయించాలని శ్రీ

వెంకయ్య స్వామివారి ఆజ్ఞ కోసం ఆరోజు అంతా ఎదురు చూశారు. శ్రీ స్వామి వారు అప్పుడు రాలేదు ఇక స్వామివారు రారని తలచి పదిమంది కూలీలను పిలిపించి రేపు ఉదయమే వచ్చి వరి పైరు కోయాలి అని ఆజ్ఞాపించగా వారు ఉదయమే వచ్చారు. పదిమందికి అన్నం వండి పెట్టారు. పైరు కోయడానికి వెళుతున్న వారిని చూసి వెంకయ్య స్వామి వారు రామస్వామి గారిని అడిగారు. స్వామి చెరువులో నీరు అయిపోయాయి వరి పైరు అంత తాలు పోతుంది, అది పశువుల మేతకైన పనికొస్తుంది కోయిస్తున్నాము. నిన్నంతా మీకోసం ఎదురు చూశాము మీరు రాలేదు కనుక ఇది కోయాలని నిర్ణయించుకున్నాము అన్నారు. అయ్యా మీరు వరి పైరు ఏమి కోయొద్దండి రేపు మధ్యాహ్నం రెండు గంటలకు అంతా వర్షం కురిసి మూడు నెలల నీరు చెరువులోకి వస్తాయి. మీకు పంట కూడా బాగా పడుతుంది అని చెప్పారు. కారి రామస్వామి గారు శ్రీ స్వామివారిపై అపారమైన నమ్మకం కలిగిన వారై పైరు కోయించలేదు. శ్రీ స్వామి వారు చెప్పినట్లే విపరీతంగా వర్షం కురిసింది. మూడు నెలలకు సరిపడా నీరు చెరువులోకి వచ్చాయి. ఈ రామస్వామి గారికి ప్రతి ఏటా పండే పంట కంటే అధికంగా పంట పండింది.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

మరోసారి రామస్వామి వారు స్వామి బావి ఎక్కడ తొగించాలి నీళ్లు ఎక్కడ పడతాయో చెప్పమన్నారు. శ్రీ వెంకయ్య స్వామి వారు కొలతలు వేసి బావి ఇక్కడ తవ్వండి, దక్షిణానికి పడమటికీ వెళ్లకండి దాని కడుపులో కొండ ఉంది నేను చెప్పినట్టే తవ్వితే నీళ్లు సమృద్ధిగా ఉంటాయని చెప్పారు. ఆ ఊరికి సంబంధించిన రెడ్డి ఒకరు అయ్యా రామస్వామి ఆ పిచ్చోడి మాటలు బాగా వింటున్నావే పక్క ఊర్లో నీటి గుర్తులు పెట్టేవారు ఉన్నారు. వారు పాయింటు కచ్చితంగా చూపిస్తారు అని చెప్పగా కారి రామస్వామి గారు నిరాకరించారు. అయినా ఆ రెడ్డి గారు అటు ఇటు రానివ్వకుండా పదేపదే చెప్పి ఆ పక్క ఊరి సిద్ధాంతిని పిలుసుకొచ్చారు. వీరి భార్య సిద్ధం గారు ఒప్పుకోలేదు. శ్రీ స్వామివారు మనకు ఎన్నో చెప్పారు ఆయన చెప్పినవన్నీ తూచా తప్పకుండా జరిగాయి, అని భార్య చెప్పిన కూడా వినకుండా ఆ సిద్ధాంతికి చూపించారు. ఆ సిద్ధాంతి దక్షిణము పడమట వైపు చూపించి బావి తొక్కుమన్నారు. ఆ బావి తవ్వగా లోపల పెద్ద కొండ ఉంది అప్పుడు పెట్టిన ఖర్చు అంతా వృధా అయిపోయింది. పొరపాటున మన్నించమని శ్రీ స్వామి వద్దకు వెళ్లి ప్రాధేయపడ్డారు. అయ్యా ఇప్పటికైనా

మించిపోయింది లేదు. మూడు మూరలు ఇటువైపుకు వచ్చి బోర్ వేయించు సరిపోతుందన్నారు. ఆ విధంగా చేశారు అప్పుడు కావలసిన నీరు ఆ బోర్ లో ఉన్నాయి. శ్రీ స్వామివారికి కృతజ్ఞత తో వారు ప్రణమిల్లారు.

ఈ జయలక్ష్మి అమ్మగారు శ్రీ స్వామివారి వెంట ఉండగా నవకోటి సిద్దలయ్య కొండమీదకు వెళ్లారు. అక్కడ జనసంచారం లేదు. కానీ శ్రీ స్వామివారు అక్కడ మూడు నెలలుగా ఉన్నారు. తులసిమ్మ, వక్కెమ్మ కోటి తీర్థం గోపాలయ్య గారు తదితర శిష్య సమేతంగా వెంకయ్య స్వామి వారు అక్కడ ఉన్నారు. అప్పుడు చాలా రోజులుగా శ్రీ స్వామి వారు ఒకచోట కూర్చుని అయ్య బండ్లాపండయ్య అని అరుస్తున్నారు. రాత్రింబవళ్లు అదే అరపే ఆయనకు కోపం వచ్చి ఒరేయ్ శివ బండి ఆపరా, శివ అని కఠినమైన పదాలు ఉపయోగించారు. అక్కడున్న గోపాలయ్యగారు తదితరులు అన్నారు. స్వామి వారు చిన్న పిల్లవాడిని గాని అయ్యా అనే వారే ఇప్పుడు వరే తరే అంటూ సంభోదిస్తున్నారే! అని ఆశ్చర్యపోయి వెంటనే స్వామి మీరు ఇన్ని రోజులుగా చేస్తున్నారే బండి ఆపమంటున్నారు, ఏమిటి? దాని అర్థం అనగా అయ్యా కొద్ది రోజులకు మీకే తెలుస్తుంది అన్నారు. కొద్దిరోజుల

తర్వాత శ్రీ స్వామివారు ఆ దీక్షను ఉపసంహరించారు. అయ్యా పై వాళ్లు దానిని సముద్రంలో పడేసారయ్య అన్నారు. అప్పుడు స్కైలాబు అదుపుతప్పి తిరుగుతుందని అది ఎక్కడ పడుతుందో తెలియక ప్రజలందరూ ఆందోళన పడుతున్న సమయం అది అది భూమిపై పడితే చాలా మైళ్ళ దూరం అంతా నాశనం అవుతుందని ఆ స్కైలాబ్ ని సముద్రంలో పడేయాలని ఎంతో కష్టపడుతున్నారని ప్రతిరోజు వార్తలు వస్తున్నాయి. ఒక భక్తుడు శ్రీ స్వామివారి దగ్గరకు వచ్చి స్వామి స్కైలాబ్ ఎక్కడ పడిపోతుంది అని అడగ్గా, "అయ్యా ఇన్ని రోజులు చేసింది అదే కదా" పైవాళ్లు దాన్ని సముద్రంలో పడేస్తున్నారయ్యా అన్నారు. అదేవిధంగా అది సముద్రంలో పడిపోయింది. అప్పుడు అందరికీ అర్థమైంది అని జయలక్ష్మి మ్మగారు వివరించారు.

ఒకరోజు వీళ్ళ అన్న కొడుకు పుట్టింటికలు తీయబోతూ జయలక్ష్మి గారి వాళ్ళ నాన్నగారు వచ్చి స్వామీ! అమ్మాయిని ఇంటికి తీసుకెళ్తాను. కేశఖండన అయిన తర్వాత నేను తీసుకొస్తాను, అని అడగగా శ్రీ స్వామి వారు ఒప్పుకోలేదు. కోటి తీర్థం గోపాలయ్య గారిని అడగ్గా అయ్యా ఇట్లాంటివన్నీ స్వామిని అడుగుతావా! స్వామికి తెలియకుండా తీసుకువెళ్ళి సాయంత్రం లోగా తెచ్చి ఇక్కడ వదులు అన్నారు. రామస్వామి గారు స్వామికి

చెప్పకుండా జయలక్ష్మి అమ్మగారిని తీసుకెళ్లాడు. ఆ వేడుకకు చాలామంది పెద్దలు వచ్చారు. అక్కడున్న కొంతమంది జయలక్ష్మి అమ్మని పిలిచి అమ్మ అన్ని వేరు శెనక్కాయలు వేయించి ఇస్తే మేము తింటూ కూర్చుంటాము అని చెప్పగా ఆమె వెంటనే సంచిలోన వేరుశెనక్కాయలు తీసి బాణలిలో వేస్తుండగా ఒక పెద్ద మండ్రగబ్బ అందులో ఉండి ఆమె వేలుకు కాటేసింది. విపరీతంగా నొప్పి భరించలేని బాధ తట్టుకోలేకపోయింది. అక్కడ డాక్టర్ దగ్గరికి వెళ్దాం అన్నా, జయమ్మ గారు ఒప్పుకోలేదు. నాన్న స్వామికి చెప్పకుండా వచ్చినందుకు ఇదే ప్రతిఫలం అనింది. నేను చచ్చినా చింత లేదు, నన్ను శ్రీ స్వామి దగ్గరికి తీసుకెళ్ళు, నాకు మేలు చేస్తారని వాళ్ళ నాన్నగారు అదేవిధంగా స్వామి వారి వద్దకు తీసుకెళ్లి "నా అపరాధాన్ని మన్నించు స్వామి" అని మొక్కున్నారు. "అయ్యా అమ్మాయికి గండం ఉందని నేను ఆమెను పంపలేదయ్యా" అన్నారు. అయినా ఇప్పుడే మయింది, అని గుండము ముందు కూర్చున్న శ్రీ స్వామివారు ఆ కట్టెలు ఎగేస్తూ జయమ్మ చేతిని పట్టుకొని ఆ చేతిని వెంటనే గుండంలోకి పెట్టి వెంటనే చెయ్ లాగేశారు. అంతగా ఉన్న ఆ నొప్పి క్షణాల మీద మటమాయమైంది. అప్పుడు అందరు సంతోషించారు.

అటు తర్వాత జయలక్ష్మి అమ్మగారికి వివాహం జరిగింది. ఆమెకు ఒక కూతురు జన్మించింది. ఆమెకు అన్నప్రాస చేయించాలని అది స్వామి వారు తాగిన పాలను తన కూతురికి తాగించాలని బిడ్డ నెత్తుకుని గొలగమూడి వెళ్లారు. శ్రీమతి తులసి అమ్మగారు "బుజ్జమ్మ నీకు పెళ్లి అయినప్పటి నుంచి స్వామివారు పాలు తాగడం కూడా మానేశారు" అన్నారు.  అని చెప్పగా నిరుత్సాహపడింది. కొద్దిసేపటికి శ్రీ స్వామి వారు అయ్యా అన్ని ఉడుకు నీళ్లు ఇవ్వండయ్యా అన్నారు. అప్పుడు భక్తులు సంతోషించి పెద్ద గ్లాస్ నిండా పాలు కాగబెట్టించారు. స్వామి కొంచెం తాగి జయమ్మని పిలిచి పాపకు త్రాగించు అని ఇచ్చారు. అప్పుడు ఆమె ఆనందానికి అవధులే లేవు. ఆ పాలు ఆమె బిడ్డకే కాక అక్కడ ఉన్న వారందరికీ తీర్థంగా ఇచ్చింది. అందరూ స్వీకరించారు. శ్రీ వెంకయ్య స్వామి వారు ఈమెకు ఒక అభయమిచ్చారు. అమ్మా! నువ్వే కాదు, నీకు సంబంధించిన వారు ఎవరైనా సరే వారి గురించి నీవు ప్రార్థిస్తే తప్పకుండా నేను నెరవేరుస్తా! అని బుజ్జమ్మ గారికి అనగా జయలక్ష్మి అమ్మగారికి.  శ్రీ స్వామి వారు చెప్పారు ఈ బుజ్జమ్మ గారు ప్రస్తుతం పొదలకూరులో కాపురం ఉంటున్నారు.  వీరి భర్త పేరు శ్రీనివాసులు వీరికి టైలరింగ్ తెలుసు. గనుక

టైలర్ శీనయ్య అని పిలుస్తారు. శ్రీమతి జయమ్మ గారు శ్రీ స్వామివారికి ఆజన్మాంతము ఋణపడి ఉంటారని శ్రీ స్వామివారికి శతకోటి వందనాలు తెలిపారు.

సద్గురువు విశ్వాసము ఎలా కలిగిస్తారో, దానిని ఎలా దృడం చేస్తూ ప్రతి చిన్న విషయానికి తన మీదే ఆధారపడేట్లు చేస్తూ, సన్మార్గంలో నడిపిస్తూ శరణాగతి ఎలా ప్రసాదిస్తారో వీరి అనుభవాలలో చూడవచ్చు.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

**తేదీ తెలియదు 2003 లో :**

- **రాగద్వేషాలను జయిస్తూ ఋణానుబంధం తొలగించుకోవాలి**
- **క్షణం క్షణం ఆత్మా వికాసానికి కృషి చెయ్యడం ఒక్కటే జీవిత లక్ష్యం కావాలి**
- **ఆశపోతే అంతా పోతూండ్లయ్యా!**
- **పని చెయ్యి, దేవుని నామముచ్చరించు. సద్గ్రంథాలు పఠించు.**

**ఉదయ ప్రార్థన: నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభూ! మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. నా**

[redacted]
తు||చ|| తప్పక పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ!

15-నవంబర్-2003

- ఇష్టాఇష్టాలను తెగనరుకు
- అమ్మాలి (చెల్లెలు) పెళ్లి విషయం గూర్చి స్వామికి చెప్పు. ఇంక ఆయన మొత్తం చూసుకుంటాడు.
- విషపు జంతువులూ (పాము మొ||) ఎదురవటం అపశకునం
- మనం మాట్లాడవలసిన వ్యక్తి వాళ్ళింటికెళ్లినప్పుడు నిద్ర పోతుంటే ఆ విషయం ప్రస్తావించకుండా ఉండటం మంచిది. ఆ విషయాన్ని అంతటితో ఆపేయటం మంచిది. ఇది మంచి శకునం కాదు.
- ఆహారం తృప్తిగా తిన్న తర్వాత ఆహారం జీర్ణమైన దాకా ఎదో ఒక పని (నడవడం etc.) చేయాలి.
- సచ్ఛిష్యుని ముఖ్య లక్షణాలు:
    - గురువు మీద పూర్తి విశ్వాసం ఉండాలి. సద్గురువు శిష్యుణ్ణి సచ్ఛిష్యుడుగా మారుస్తారు.
    - సదాచారం కలవాడై ఉండాలి. సదాచారం అంటే ఎక్కడబడితే అక్కడ తినకుండా ఉండటం
    - నిష్ఠ కలవాడై ఉండాలి. నిష్ఠ ఏకముఖంగా ఉండాలి.
    - విశేష నియమ పాలన కలవాడై ఉండాలి. ఎక్కడబడితే అక్కడ తినకుండా ఉండటం

ప్రశ్న: ఇంట్లో వండుకోలేని వారు సదాచారం ఎలా పాటించగలుగుతారు?

[redacted] ఒకటి రెండు హోటల్స్ లోనే తింటూ ఉండటం

16-నవంబర్-2003

- సత్సంగం వలన చెడ్డ వాసనలు తొలగిపోతాయి
- గురువు వద్దని చెప్పిన పనిని చేయకుండా ఉండాలనే నిష్ఠ కలిగి ఉండే శిష్యుడంటే గురువుకు ప్రీతి. గురు చరిత్రలో ఉపమన్యువు కథను సార్ ఉదహరించారు.
- మౌన బోధ ఏంటో గొప్పది
- మౌనంగా గురువుతో సంభాషిస్తూ, చెప్పుకుంటూ ఉండాలి.
- మౌనమే నిరంతరం జరిగే సంభాషణ

## శ్రీ సార్ లెటర్లు

**విశ్వాసం- ఆహార నియమం – ఇంద్రియచాపల్యాలు – శరణాగతి:**

ఓం

గొలగమూడి

24-11-03

Dear Sai,

1. Mental గా enlightenment – శరణాగతి, తర్వాత దిగ జారి ఆసక్తులవటం ఎందుకు జరుగుతుంది ?

[redacted]
**జీవితాంతం శరణాగతిలోనే ఉండాలి**. ఈ నాటి mental enlightenment అది ఈ జన్మలో సాధించినది కాదు. అది పూర్వ జన్మ సాధనా ఫలితం. ఈ జన్మలో శరణాగతి పోగొట్టుకుని మానసికమైన చంచలత్వం వస్తుంది. దాంతో సత్, అసత్ గుర్తించే శక్తి పోయి, సద్గురువును వదిలి, (పైగా) తానే సద్గురువును అడ్డం పెట్టుకుని తానే ప్రజల భాధలు తీరుస్తున్నట్లు నటిస్తుంటారు. దాంతో మరల జిడ్డు అంటుకోసాగుతుంది. దిగజారి పోతాడు. తన డౌన్ ఫాల్ తను గుర్తించ లేడు ఎందుకని? తనను ఆశ్రయించిన వారి పొగడ్తలతో కళ్ళు మూసుకుపోతాయి. చివరకు చిప్ప చేతికి వస్తుంది. ఎంత enlightenment వచ్చినా తన గురువును వదలటంలోనే తన డౌన్ ఫాల్ మొదలైందని గుర్తించలేడు.

2. ఇంద్రియ చాపల్యాలకు లొంగక ఆచరించేదేలా? లొంగితేఏమి?


భగవద్గీతలో చెబుతాడు – ఇంద్రియ లోలత్వం ద్వారా మానవుని ప్రజ్ఞ హరించి పోతుంది – గాలి వలన పడవ వేగం నశించినట్లు అంటారు. (ప్రజ్ఞ అంటే మానసిక, శారీరిక సామర్ధ్యాలు అని అర్ధం) అవి పోయాక ఇక మనం ఎందుకు పనికి రాము. మనలో భల్లూకపు పట్టుదల వుండాలి. **ఈ పట్టుదల సడలకుండా వుండాలంటే నిత్యం సద్గురువు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దుర్గాస్వామి

[redacted]

**పోవాలి. పూజలో గగుర్పాటు రావాలి. నిత్యం గగుర్పాటు వచ్చే విధంగా మన అనుభవాలు మననం చేస్తుండటమే గొప్ప పూజ. ఆ కాలమే సద్గురువుకు అర్పించిన ఉత్తమోత్తమ పుష్పం. అప్పుడు ఇంద్రియ చాపల్యాలకు ఎందుకు లొంగకూడదో, భల్లూకపు పట్టుదల ఎందుకు అవసరమో తెలిసి వచ్చి ముందుకే వెళతాం కానీ వెనుకంజ ఉండదు.**

మనకిచ్చిన ఒక్క అనుభవాన్ని కూడా స్మరించని పూజ పూజే కాదు. అది యాంత్రికము లాంఛన ప్రాయమైనది. అనుభవాలు రాని వాళ్ళ సంగతి అలా ఉంచాలి. వాళ్ళు ఇతరుల కిచ్చిన అనుభవాలు స్మరిస్తారు. స్మరించాలి. లేకుంటే అంతా wasteful thing.

3. మొదట రావలిసిన పరిణితి విశ్వాసమే నా ? దానికి మార్గమేది ?

**మొదట రావలిసిన పరిణితి విశ్వాసమే : దానికి మార్గమేది ? i) పుణ్యం ii) నియమ పాలన. విశ్వాసం కలిగాక అది బాగా పెరిగి మహా వృక్ష మవ్వాలంటే– మనకు సద్గురువు చేసిన మహోపకారాలను లోతుగా మననం చేస్తూ గగుర్పాటు చెందుతుండటమే. అలా చేస్తే మన విశ్వాసం సడలదు. అంతే కాక చక్కగా పెరుగుతుంది.**

4. ఆహార నియమం ఎప్పుడూ అవసరమేనా?

ఆహార నియమం ఎప్పుడూ అవసరమే. కారుకు పెట్రోలు బదులు క్రూడాయిలు కిరోసిన్ పోసి నడిపితే ఏమౌతుంది? కారు నడుస్తుంది. కానీ ఇంజన్ చాలా త్వరగా చెడి పోతుంది. Irreparable అవుతుంది. **దైవం వచ్చి ఆహార నియమం చెప్పనక్కరలేదు. మన శరీరం ఏది తింటే**

[redacted]

**లొంగకుండా భల్లూకపు పట్టుదలతో సాగటమే.** బోంబే రైల్వే స్టేషన్ లో కిరోసిన్ స్టవ్ పెట్టి 2 kg బియ్యం అన్నం వండాను. అంతా సద్గురువుచే చేయబడింది.

**మొదట మనలో పట్టుదల ఉండాలి. భల్లూకపు పట్టుదల.**

ఆశీస్సులతో పె. సు.

*********** సద్గురు దేవా శరణం శరణం *********

**భగవంతునిపై ఆధారపడే మార్గం – శరణాగతి – సర్వప్రేరణాధికారి – అన్నఎరుక**

గొలగమూడి

27-7-05

Dear Sai,

Total Surrendar,

**సంపూర్ణ శరణాగతి అంటే ఎలా ఉండాలా అనేది శ్రీమాస్టారి ఆచరణ మనం బాగా యోచించి తెలుసుకోవాలి**. విద్యానగర్ గలాటాల కారణంగా వారు అక్కడ ఉంటే మాస్టర్ గారిని కొట్టాలని ధనుంజయ బంధువర్గము, ఆయన మీద ఈగవాలితే కొన్ని తలలు ఎగిరిపోతాయి అని కాలేజీ స్టూడెంట్సూ.

మాస్టర్ ఇంటి సమీపాన చుట్టూ ఇండ్లలో పదింటికి 4 or 5 students బిచ్చువ కత్తులు, కర్రలు మారణాయుధాలతో రెడీగా ఉన్నారు. అట్టి సమయములో శరత్ బాబు శ్రీమాస్టార్ని పర్మినెంట్ గా ఒంగోలులో ఉంచుకోవాలని ఉద్దేశంతో కారు తెచ్చి మాస్టారు ఇంటి ముందు పెట్టి రెండు రోజులు మీరు విద్యానగర్ వదిలి వెళ్ళిపోతే తగ్గిపోతుంది. వేడి తగ్గినాక తిరిగిరావొచ్చు. కారు ఎక్కండి అని ఒకపార్టీ, ధర్మం మనప్రక్క ఉంది. సాయి మన ప్రక్క ఉన్నాడు. వాళ్లకు భయపడి పారిపోబళ్ళేదు. రమ్మను ఎవడినో చూస్తావాళ్లంతు అని మరొకపార్టీ - ఈ ఇరువురు పార్టీల మధ్య ఊగిసలాడే మధ్యవర్తులు అటు ఇటు చెప్పలేనివారు మరొకపార్టీ తయారయ్యారు. అట్టి విపత్కర భయానిక పరిస్థితిలో సంపూర్ణ శరణాగతి చెందిన మహనీయమూర్తి అయినా శ్రీమాస్టారు చెప్పారు. మీరంతా ఒక అరగంట ఇక్కడి నుండి వెళ్ళిపోయి తిరిగి రండి. నేను సాయిని అడిగి చెప్తాను అని వారిని రూమ్ నుండి పంపేసి ఒక అగరువత్తి వెలిగించి సాయికి సమర్పించి మామూలు గళ్ళలుంగీ బన్నీనుతో కూర్చొని (సత్సంగరూములో) బాబా నాకు పోవాలని లేదు. ఉండాలని లేదు. మీరు ఉండమంటే ఇక్కడే ఉంటా పొమ్మంటే ఇక్కడ నుండి వెళ్లిపోతా. అరగంటలోగా ఈ రూములోకి మొదట ఎవరు ప్రవేశించి ఏ సలహా ఇస్తారో

దానిని ఆచరిస్తాను. ఎవరి ద్వారా పలుకుతారు మీ అభిప్రాయం తెలపండి అని కూర్చున్నారు. వారి ఆంతర్యంలో విద్యానగర్ వాళ్ళే ఏదో ఒకపార్టీవారు వచ్చి ఏదో సలహా ఇస్తారు అని అనుకున్నారట. కానీ ఊరికి కొత్త ఆయన అనంతపురం రావడం వస్తూనే వాకిట్లో నుండి "సార్ ఎక్కడికో వెళ్లేట్లున్నారు ఈ పూలు పండ్లు తీసుకొనిపోండి" అని అన్నారు. ఆ తర్వాత మాస్టార్ అన్న మాటలు నీకు తెలుసు కదా బస్సులో ఎవరితో మాట్లాడావు, బస్టాండ్లో ఎవరితో మాట్లాడారు, నేను ఎవరితో మాట్లాడలేదు సార్. అయితే కొత్తవాడివి కదా ఈ గ్రామానికి ఎవరితో మాట్లాడకుంటే నా ఇల్లు నీకు ఎలా తెలిసింది? లేదు సార్. బస్టాండ్లో ఫలానా ఇంగ్లీషు లెక్చరర్ భరద్వాజ గారి ఇల్లు ఎక్కడ అని మాత్రం అడిగాను. వాళ్లు ఈ రోడ్డునే పో కుడివైపు చివరి ఇల్లు. ఇంటి ముందు బావి ఉంది. ఆ ఇంటి అవతల ఇండ్లులేవు అని చెప్పారు. ఇక్కడకు వస్తే ఎదురుగా మీరున్నారు అన్నాడు. అయితే వాకిట్లోకి వస్తూనే మీరెక్కడకో పోయేటట్లు ఉన్నారు ఇది తీసుకుని వెళ్ళండి అని పండ్లు పూలు చూపారే నేను ఎక్కడికైనా పోయేటట్లు ఉన్నానని మీకు ఎలా తెలిసింది? అని అడిగారు. Very Sorry sir (వెరీ సారీ సార్) నాకు ఊరకలా అనిపించి అలా అనేశాను అంతేగాని మీరు పోతున్నారని నాకు

ఎవరూ చెప్పలేదు అన్నాడు. సరే ఇదే బాబా సంకేతమని కారు వస్తే దానిలో చొక్కా వేసుకుని వెళ్లిపోయారు.

**ఇక్కడ సంపూర్ణ శరణాగతి ఎలా ఉందో నీవు యోచించు. వారు వెళ్లేందుకు సిద్ధమే కానీ బాబా ఆదేశానికి ఎదురు చూశారు.** వారు ఆజ్ఞాపించినట్లు కారు ఎక్కుతున్నారు. వెంకటగిరి వెళ్లి సత్సంగాలు చేస్తూ ఒంగోలు పోతున్నాడు **కానీ ఓ బాబా, నీవే నన్ను ఎక్కడికైనా నీ యోగశక్తితో తీసుకుపో లేకుంటే నీ యోగశక్తితో ఈ గలాటాలు లేకుండా చేయమని అడగలేదు.** నీవు ఆదేశిస్తే నేను కదిలిపోతాను అందుకు రెడీ. కదిలిపోయేందుకు రెడీ. (ఇక్కడ) అక్కడి నుండి నేను కదలను నీ యోగ శక్తితో నన్ను తీసుకుపో అనలేదు. నీవేమి చేస్తున్నావు. నేను టెన్షన్ మానను, చదవలేను, నీ యోగశక్తితో నన్ను నడుపు అంటున్నావు. అది పద్ధతి కాదు **ప్రయత్నం మనంచేయాలి. శక్తినంతా వినియోగించి కృషి చేయాలి. ఒక్క అడుగు మనలను వేయమంటారు బాబా. అప్పుడు తాను పది అడుగులు మన వైపు వేస్తారట. మనం ఒక్క అడుగైనా వేయిలేకుంటే, ఒక్క అడుగువేసే తీవ్ర ప్రయత్నమైనా చేయాలట. హృదయపూర్వక ప్రయత్నం చేయి అంటారు. అప్పుడు నేను నా హస్తం అంటే అదృశ్యహస్తం ఇచ్చి నిన్ను రక్షిస్తాను, నడిపిస్తాను అంటారు**. కనుక మనవైపు నుండి తీవ్రాతితీవ్రమైన చదివే ప్రయత్నం ఉండాలంటారు. అంతా నీవు నడుపు అని పుస్తకాలు ముందేసి కూర్చోవడం తప్పు. **నీ డ్యూటీ నీవు సంపూర్ణంగా చెయ్యి**

**<u>శక్తినంతా వినియోగించి చెయ్యి. నా సహాయం వస్తుంది</u>. దైవసహాయం ఎవరికి వస్తుంది? కష్టపడేవానికి వస్తుంది**. చెట్టు నీడ నుండి దైవమా నా బండి బురదలో ఇరుక్కుంది సహాయం చేయమంటే చెయ్యనే చేయడు సహాయం. సంపూర్ణ హృదయ పూర్వక ప్రయత్నం చెయ్యాలి. భావాలు మట్టిగడ్డలు మానేయ్.

మీ

పె. సుబ్బరామయ్య.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## మహాత్ముల వాక్యాలు

**గురు సేవ:-** వారు తప్ప నాకన్యం లేదు అని శరణాగతి హృదయపూర్వకం గా చేసి సేవించాలి. -శ్రీ భరద్వాజ మాస్టారు

నేను చేస్తాను, చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా **"శరణాగతి"** – ఇది అని అది అని తలచకుండా మౌనంగా ఉండటమే". -శ్రీ రమణ మహర్షి

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**